**Andhra Jyothi**

# గ్రూప్-1 నోటిఫికేషన్ మరింత ఆలస్యం?

- **తొలుత 2011 నాటి నియామక ప్రక్రియ**

హైదరాబాద్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 నోటిఫికేషన్ మరింత ఆలస్యం కానుంది. 2011 నోటిఫికేషన్‌కు సంబంధించి మళ్లీ మెయిన్స్ నిర్వహించటమే కారణమని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. 2011 గ్రూప్-1 కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉండగానే రాష్ట్ర విభజన జరిగింది. అప్పటికే ఏపీపీఎస్సీ మెయిన్స్ నిర్వహించి ఇంటర్వ్యూలు కూడా పూర్తి చేసింది. కానీ తుది జాబితా ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో 2011 గ్రూప్-1 రద్దయినట్లే భావించిన తెలంగాణ ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ ద్వా రా 54 గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. ఈలోగా 2011 గ్రూప్-1 నోటిఫికేషన్ కేసులో రెండు రాష్ట్రాలు వేర్వేరుగా మళ్లీ మెయిన్స్ నిర్వహించాలని సుప్రీంకోర్టు నిర్దేశించింది. దీంతో ఇరు రాష్ట్రాల పీఎస్సీలు ఆ మేరకు సిద్ధమవుతున్నాయి. కాగా కొత్తగా 19 వాణిజ్య పన్నుల అధికారి (సీటీఓ) పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఈ పోస్టులు భర్తీ చేయనున్నట్లు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు పేర్కొన్నారు.